# పెద్దలకు మాత్రమే



గంటి లలిత

## లైట్ లైట్

### హెచ్చరిక

ఇప్పుడు మీరు సెంటర్ సెన్సేషన్ కథ చదువుతున్నారు. ఈ కథలు పెద్దలకు మాత్రమే ప్రత్యేకించి రాయిస్తున్నవి. సకుటుంబంగా చదువుకునే ఆంధ్రభూమిలో పర్సనల్‌గా చదువుకునే కథ సెంటర్ సెన్సేషన్. (పిల్లలు చదవకూడదని అనుకుంటే) మీరు మాత్రమే చదువుకుని చిన్నవాళ్ళు చదవకుండా జాగ్రత్తపడేందుకు ఒక సౌకర్యం కూడా వుంది. సెంటర్ సెన్సేషన్ కేవలం 'అడల్ట్ స్టోరీ' అనుకున్నవాళ్ళు ఈ కథ నాలుగు పేజీలు 'ఫక్'మని లాగేస్తే పుస్తకంనుంచి వేరైపోతాయి

ఈ పేజీలని మీరు మంచి మూడ్‌లో వున్నప్పుడు మళ్ళీ చదువుకోడానికి అనుకూలంగా ఇంచక్కగా సెంటర్ సెన్సేషన్ కలెక్షన్‌గా ఫైల్ చేసుకోవచ్చు.

## సెంటర్ సెన్సేషన్

"ధనూ. ఏవిటోయ్. ప్రేమగా పిలిస్తే దగ్గరికి రావు. వాతావరణం చాలా చల్లగావుంది. రావోయ్' కన్నుగీటాడు నిఖిల్.

"ప్రేమ. అసలు ఆ పదానికి అర్ధం తెలుసా మీకు! తెలిస్తే మీరు ఇలా ప్రవర్తించేవారా!" సూటిగా భర్త కళ్ళల్లోకి చూస్తూ అడిగింది ధన్య.

"ఏయ్ , బుద్ధూ! రోజురోజుకీ నీకు ఆలోచనలూ, ప్రశ్నలూ ఎక్కువై పరధ్యానం ఎక్కువ అవుతోంది. పిచ్చి ప్రశ్నకాకపోతే ఏ భర్తకి ఏ భార్యమీద ప్రేమ వుండదూ అని కాకపోతే... కొందరి కొందరికి కొన్ని కొన్ని బలహీనతలు అంతే"

"ఏం బలహీనతలు మీ మగవాళ్ళకే వుంటాయా!"

"ఇంత మంచి వెన్నెలరాత్రిని ఇలా వృధా చేయడం... ప్చ్ అన్యాయం సుమా" ధన్య నడుంమీద చెయ్యివేసి చిన్నగా నవ్వాడు.

"ఇవాళ ఇంటి భోజనం మీదా ఇల్లాలిమీదా కోరిక పుట్టిందా లేక ఏ హోటల్, ఏ ప్రియురాలూ ఆదరించలేదా పాపం" అతడి చేతులని విసురుగా త్రోసేస్తూ ఉక్రోషంగా అంది.

"చూడవోయ్ ! ఒక నిజం చెప్పనా. రోజూ ఇంట్లో భోజనం, అలాగే ఇల్లాలు...ప్చ్ పండగనాడూ పాత ఇల్లాలేనా అన్నారట. మొహం మొత్తుతుందోయ్. వెరైటీకోసం అలా బైటికి వెళ్ళాల్సివస్తుంది మరి" భార్యని ఇంకా ఉడికించాలని మరోసారి నవ్వాడు.

"మేమూ మీలా అనుకుంటే మీలా తిరిగితే'

"లేదు ఏ గృహిణీ అలా అనుకోదు. చేయలేదు."

"ఎందుకని! మీకు లేని నియమాలు మాకు దేనికి. ఆడవాళ్ళకో న్యాయం, మగవాళ్ళకో న్యాయమూనా. తప్పు తప్పే కదా. మగవాళ్ళకి అది తప్పుగా వర్తించదా" మరోవైపు తిరిగి పడుకుంది.

"అంత ఆవేశం పనికి రాదోయ్. మరోసారి తీరికగా నాతో పోట్లాటకి దిగుదువుగానీ కానీ ముందు నా ఆకలిని తీర్చవోయ్ ప్లీజ్" భార్యని తనవైపు తిప్పుకోడానికి ప్రయత్నిస్తూ అన్నాడు.

"మీరు పదిమందితో తిరుగుతారు. క్షమించండి పచ్చిగా మాట్లాడుతున్నాను. నా గుండెల మంట నాతో ఇలా మాట్లాడిస్తోంది కాబోలు. నేనూ మీలా తిరిగితే.'

గలగలా నవ్వాడు. ధన్య కళ్ళల్లో ఆ క్షణంలో నిజంగా అలా చేయాలనే కసి, అది చూసి వుంటే అతను అలా నవ్వగలిగేవాడు కాదు.

"నువ్వు అలా చేయలేవు" ముక్కుపట్టుకుని ఊపుతూ నవ్వుతూనే అన్నాడు.

"చూస్తూ వుండండి. ఈ బాధ భరించలేక ఎప్పుడో ఒక రోజున నేను ఇంట్లోనుంచి వెళ్ళిపోతాను. ఏ దిక్కుమాలిన వాడితోటో లేచిపోతున్నాను అని రాసి మరీ పోతాను. అప్పుడు తెలుస్తుంది ఈ బాధ ఏవిటో"

"పిచ్చిపిల్లా! ఆ దిక్కుమాలిన వాడికి నేనే చెప్తాను. ఒరేయ్ సన్నాసీ. నా ప్రియతమకి నేనంటే అణువణువూ ప్రేమే. ఆ కళ్ళల్లో ఆ మాటల్లో, ఆ గుండెల్లో వల్లమాలిన ప్రేమ. లేచిపోవడం అంటే తెలియని అమాయకురాలు. నిన్ను దగ్గరికి కూడా రానివ్వదు. అన్యాయం అయిపోకురా వేరే దారి

మాసుకోనాయనా'' అని మరోసారి తెరలు తెరలుగా నవ్వాడు.

''అంటే మీకు నాపట్ల అంత ప్రేమ లేదనే కదా అర్థం.''

''నీ తర్కానికి జవాబు లేదు నా దగ్గిర. ఎందుకంటే నీమీద నాకు చెప్పలేని ప్రేమ అంటే ఎలాగూ నమ్మవు.

''ఆడది చెడిపోవడానికి కారణం మగవాడు అంటే నమ్మలేదు కానీ నిజం, ఆడది చెడిపోవడానికి కారణం మగవాడే. నీలాంటి భర్తల వల్లే స్త్రీలు చెడిపోయేది'' అతడి స్పర్శని భరించలేక ఎలాగైనా అతడికి కోపం తెప్పించి అతడి కోరిక త్రోసిపుచ్చాలని వుంది.

''నువ్వు చెడిపోలేవు. నీ కళ్ళల్లో నీ ప్రతీ కదలికలో నేనే వున్నాను. చూడు నీ కనుబొమ్మల కదలికలో ఎత్తైన ఈ రెండు కొండల మధ్య సన్నని గోదావరి పాయలా.. వీటిమధ్య చిక్కడిపోయాను... ఉందో లేదో అనిపించే ఈ సన్నని నడుము నా గుప్పిట్లో ఎన్నోసార్లు ఇమిడిపోయింది. ఇంక... అసలు నేను ప్రక్కన లేందే నిద్ర రాదంటావు కదా.''

''చాలు... ఆపండి మత్తెక్కించే మీ మాటలకి ఎప్పటికప్పుడే లొంగిపోతూ మీరు ఆడించినట్లు ఆడడానికి బొమ్మను కానండీ'' పెదవులు దాటి రాలేదు ఆ మాటలు.

అదిరే ఆ పెదవులవంక తమకంగా చూసాడు. తడితో మెరుస్తున్న ఆ పెదవులు అమృతాన్ని చిందిస్తుంటే ఆ అధరామృతాన్ని గ్రోలుతూ ఆమెని మట్టేశాడు.

'ఇలా... ఎన్నాళ్ళు! కన్నీరు తలదిండుని తడిపేస్తోంది. ఏదో చెయ్యాలనే ఉద్రేకం... ఏదీ చెయ్యలేని నిస్సహాయత. ఇదేనా ప్రేమంటే. ఇదేనా తను ఆశించినది. మండే మనస్సు ఆక్రోశిస్తోంది.

* * *

చిన్ననాటి స్నేహితుడు ధనిష్ట అనుకోకుండా కలిసాడు. అల్లరిగా నవ్వుతూ ఆటలు పట్టించే ధనిష్ట రాక ధన్య జీవితంలో మార్పు తెచ్చింది.

అనురాగాన్ని కురిపించినా, ఆప్యాయతని ప్రకటించినా ఆడవారి కళ్ళల్లో, ఆ చూపుల్లో తెలిసిపోతుంది. ధన్యని చూస్తూ ఆమె పరిస్థితి కొంతవరకు అర్థం చేసుకున్న ధనిష్ట నవ్వుకున్నాడు.

''నిఖిల్ అదృష్టవంతుడు. నీలాంటి అందమైన భార్య దొరకడం అతని అదృష్టం'', ప్రతీసారీ అంటూనే వున్నాడు ఆ మాటలని.

ధన్య కళ్ళల్లో నీలి నీడలు కదిలాయి. ధనిష్ట ఆలోచనలు తినేస్తున్నాయి. తప్పు ఒప్పు సంఘర్షణల మధ్య నలిగిపోతోంది.

'ఇదేనా ప్రేమంటే. ఇది కాదేమో' వైరుధ్య భావాలమధ్య నలిగిపోతోంది.

''ఇన్నాళ్ళ పరిచయంలో నువ్వు ఒక్క అడుగుకూడా ముందుకు వెయ్యలేదు. నాకై నేను వస్తే ఆదరించలేకపోతున్నావు. అసలు నీకు ప్రేమ విలువ తెలుసా!'' చిరాకుగా అడిగాడు.


అతడి కనుబొమ్మల కదలికలో ఆ కళ్ళల్లో, పెదవి విరుపులో ఆ చూపుల వాడిలో... ఆ మాటల తియ్యదనంలో... అతడి కోరికలో... ఏదో... ఏదో వెదకడానికి ప్రయత్నించి విఫలురాలే అవుతోంది.


'ప్రేమ అంటే ఇదా... ఊహు...' మనస్సు కాదని హఠం వేస్తోంది.

''పాల మీగడలాంటి నీ శరీరకాంతి, అమృతాన్ని అందించే తడితో మెరిసే నీ పెదవులు... మంచినీళ్ళు గుటకవేసినా ప్రతిఫలించే శంఖంలాంటి నీ మెడా, నీ మెడకింద వంపులు... ఏయ్ వింటున్నావా!

తల అడ్డంగా తిప్పింది, ప్రేమ... ఆడదానికి అర్థం తెలియడం లేదు. ఆ ఆలోచనలలో తనని తానే మరిచిపోతోంది.

''అరే హిమాలయ పర్వతాలని చూడలేదోయ్ నేను. వాటిని గుర్తుకు తెచ్చేట్లు రెండు కొండల మధ్య చిన్నవాగులా సన్నని దారి... లోతైన నాభిలో కలిసిపోతూ... అదిగో అక్కడే అందాలన్నీ కుప్పపోసి దాచి






నట్లు...'' అతడి చేతులు ఆమె ఎదమీద నాట్యం చేసాయి.

చిత్రంగా చప్పుడు చేసాయి మంగళసూత్రాలు. త్రుళ్ళిపడింది కలవరంగా చూస్తూ అడుగు వెనక్కి వేసింది.

'అరే ఈ మంగళ సూత్రాలు పక్కకి జరపవోయ్ ! అడ్డంగా వున్నాయి! మరింత దగ్గరికి జరుగుతూ చిన్నగా నవ్వాడు.

'నువ్వు చెడిపోలేవు. నీ ప్రతీ కదలికలో నేను వున్నాను. చివరికి ఈ మంగళ సూత్రాలలో కూడా.. .. అల్లరిగా నవ్వే నిఖిల్.

'లేచిపోవడం అంటే తెలియని అమాయకురాలు. నిన్ను దగ్గరికి కూడా రానివ్వదు; నిఖిల్ నవ్వు చెవి గూబల్ని బ్రద్దలు చేస్తోంది.

'నో... ఈ తప్పు చెయ్యలేను; అతడికి దూరంగా జరిగి దోసిట్లో మొహం దాచుకుంది.

''ఎందుకింకా నీ అందాలని చూపిస్తూ కవ్విస్తావు. దగ్గరికి వచ్చినట్లే వచ్చి దూరం అవుతావు – ఇదేం శిక్ష నాకు'' కోపంగా అడిగాడు.

''ఒక ప్రశ్న అడగనా ధనూ!''

''ఊ..'' చిరాకుగా వుంది అతడికి.

''నువ్వు నిజంగా నన్ను ప్రేమించావా. ప్రేమ అంటే కేవలం ఈ సెక్స్ కాదు. నన్ను ఎక్కడికైనా నీతో తీసుకువెళ్ళిపో. కొన్నాళ్ళు ఈ మనుష్యులకీ, ఈ ఊరికీ దూరంగా వెళ్ళిపోవాలని వుంది. తీసికెళ్ళగలవా!''

కలవరంగా చూసాడు. ''ఇదెక్కడి కోరిక, ఇద్దరం వివాహితులం, నా భార్యకు ఏం చెప్పను.. రేపు మన పరువు ప్రతిష్ఠలు...''

దెబ్బతిన్నట్లుగా చూసింది. ''నిజమే ఈ చాటుమాటు వ్యవహారాలకి పరువు ప్రతిష్ఠలు అడ్డురావు అయినా నా భర్తలా నువ్వు కూడా తిరుగుబోతువే. నీ భార్యా నాలా ఆలోచిస్తే'' క్రీగంట చూసింది.

''ఛీ. నా భార్య నీలాంటిది కాదు. నేనేం చేసినా, త్రాగినా, ఎవరితో తిరిగినా సహిస్తుంది. ఇంత నీచంగా ఆలోచించదు. నా భార్య పతివ్రత'' అప్రయత్నంగా అనేసాడు.

''నీ భార్య సీతలా పతివ్రత అయినప్పుడు నువ్వు రాముడివి ఎందుకు కాకూడదు. నీ భార్య పవిత్రంగా వుండాలి. మరోక స్త్రీని ప్రేమ పేరుతో మోసం చేస్తావా. పడగనీడలాంటి నీ స్నేహం ఛీ నీ అసలు రూపం బైటపడింది. జీవితంలో నీ మొహం చూపించకు వెళ్ళిపో'' భద్రకాళే అయింది

* * *

నిఖిల్ చూపులు నిలువునా చీలుస్తూ నగ్నంగా పరీక్షిస్తున్నాయి. గుండెలోపలి పారని సూదితో కెలుకుతున్నట్లు బాధ.

నిశ్శబ్దం భయంకరంగా వుంది. నిజంగా మాటలకంటే మరో ఆయుధం లేదని, మాటలతో మనిషి

**ఈ పేజీతో సెంటర్ సెన్సేషన్ కథ అయిపోతుంది. చదవడం అయిపోగానే (అవసరం అనుకుంటే) దాచేసుకోండి**

ని చంపవచ్చని అంటారు. కానీ అంతకన్నా మించిన ఆయుధం ఈ మౌనం. ఇంక వేరే శిక్ష అవసరంలేదు.

“మగవాడికో నీతి, ఆడవాళ్ళకో నీతి, ఎందుకు. ఇప్పుడు నీ స్థానం ఏమిటి” నిఖిల్ నోరు విప్పలేదు. ఆ కళ్ళు తనని అలా ప్రశ్నిస్తున్నట్లువున్నాయి.

నిలబడే శక్తి లేనట్లుగా వుంది. అతడు మాట్లాడబోయే ఒక్కమాట... ఒకే ఒక్కమాట కోసం ప్రాణాలన్నీ నిలుపుకుని గుండెలని అరచేత బట్టుకుని నిరీక్షిస్తోంది.

అతడు చెప్పబోయే తీర్పు ఏమిటి. ఏం శిక్ష విధిస్తాడు. అతడే కాదంటే ఆలోచించలేకపోతోంది.

“నేను బయట తిరుగుళ్ళు తిరిగి తప్పు చేసినప్పుడల్లా ఎంత చలిలోనైనా చన్నీళ్ళతో స్నానం చేసేవాడిని. నువ్వు సాధిస్తే చన్నీళ్ళతో ప్రక్షాళనం అయ్యాయోయ్ అనే వాడిని. సో అర్థం అయిందనుకుంటాను. వెళ్ళి చన్నీళ్ళ స్నానం చేసిరా” చాలా నెమ్మదిగా అన్నాడు. ఒకే ఒక్క క్షణం ధన్య కళ్ళు ఆనందంతో మెరిసాయి. మరుక్షణం ఆ కళ్ళల్లో నీలినీడలు కదిలాయి.

‘లేదండీ. నేను మీరు అనుకునే ఆ తప్పు చేయలేదు. నిజం. నన్ను నమ్మండి” ధన్య గొంతు దాటి రాలేదు ఆ మాటలు.

మరో మాటకి అవకాశం ఇవ్వకుండా కళ్ళు మూసుకున్నాడు.

భారంగా ముందుకు కదిలింది.

స్నానం ఎలాగో ముగించి అతడి గదిలోకి వచ్చి దోషిలా నిలబడింది.

‘నీ తప్పు ఒప్పులగురించి ప్రశ్నించే అధికారం లేదు నాకు. ఎందుకంటే ఆ ఆస్కారం నేనే ఇచ్చాను. నిజమే స్త్రీ చెడిపోవడానికి కారణం మగవాడు. నేనే నిన్ను అపురూపంగా చూసుకుని మంచిగా ప్రవర్తించిననాడు నువ్వు ఇలా ప్రవర్తించలేవుగా”

“నన్ను... నన్ను క్షమించండి” ఆనందం, ఉద్వేగం ఆమెని చుట్టబెట్టగా దుఃఖంతో పూడుకపోయిన కంఠంతో అంది.

“ఇంక ఏ స్త్రీల జోలికీ పోను. నిజం నాకు. నువ్వు తప్ప ఎవ్వరూ అవసరం లేదు. నిజం” ఆమె గుండెల్లో తల దూర్చాడు.

‘ప్రేమించిన వ్యక్తుల్లోని బలహీనతని క్షమించగలిగే గుణం ఎంతమందికి వుంటుంది!”

“ఐ లవ్ యూ ధన్నీ” గుండెలు నిండిన ఆ ప్రేమ ఆ మాటల్లో తొణికిసలాడింది.

“భార్య తప్పుని ఒప్పుగా భావించి అసలు ఏం జరగనట్లు ఆదరించి క్షమించే గుణం ఎంతమందికి వుంటుంది! నిజంగా ప్రేమ లేకపోతే అలా ఎలా క్షమించగలరు. కనీసం ఒక తిట్టు, ఒక మందలింపు ఏదీ... ఏదీ లేకుండా.. ఆ తప్పు కేవలం తన వలననే అనే సంస్కారం ఏ మగవాడిలో వుంటుంది! చెయ్యెత్తి మొదటిసారిగా అతడికి నమస్కరించింది.

“ప్రతీ మగవాడూ శ్రీరామచంద్రుడు కాదు. ప్రతీ స్త్రీ సీతా కాలేదు. మీతో పంతాలకి పోయి మీమీద కక్షతో ఏదో సాధించాలనుకున్నాను. తన సహనంతో, తెలివితేటలతో, మంచితనంతో తన భర్తని మార్చుకోడానికి ప్రయత్నిస్తుంది హిందూ స్త్రీ. అంతేకానీ...”

“నో... నాలాగా ఏ స్త్రీ ఆలోచించదు. నేను ఎన్నుకున్న దారి ముళ్ళదారి అని తెలుసుకోలేకపోయాను. నయం నేను చాలా అదృష్టవంతురాలిని, మీమీద కక్షతో జీవితాన్ని నాశనం చేసుకోకుండా ముందే నా తప్పు తెలుసుకున్నాను” కన్నీటిమధ్య అతడి కాళ్ళకి నమస్కరించింది.

అబ్బ. మెల్లిగా లేవనెత్తి ఆ మెడ వొంపులో మొహం దాచుకుంటూ మృదువుగా కొరికాడు.

“మీ మంచితనాన్ని అర్థం చేసుకోలేకపోయాను. నన్ను నమ్మండి. నేను ఏ తప్పూ చేయలేదు” కన్నీటి మధ్య అంది.

“నాకు తెలుసు. నేను నిన్ను అడగలేదు జరిగింది ఏమిటి అని. నేను నిన్ను ప్రశ్నిస్తే సంజాయిషీ ఇవ్వాలి. ఎందుకోయ్ ఈ కన్నీరు... ఛ” ఆ కన్నీటిని తుడిచి అదిరే ఆ పెదవులని బంధిస్తూ తన కళ్ళల్లో చిందిన కన్నీటిని భార్య చూడకుండా కొనగోట తుడుచుకున్నాడు.

అతడికి తృప్తిగా వుంది. కొండంత భారాన్ని దింపుకున్నంత తృప్తి. ఆ సంతోషంలో అతడి కళ్ళు చెమ్మగిల్లాయి.

“ఐ లవ్ యూ ప్రియతమ్. ఐ లవ్ యూ...” అతడి పెదవులు ఉచ్చరిస్తున్నాయి ఆ పదాన్ని.

“నిజం ఇదండీ ప్రేమంటే...” ఆ మాటలని వింటూ అతడి పెదవులవైపు చూస్తూ అతడి గుండెల్లో తల దూరుస్తూ అనుకుంది.

– వచ్చేవారం మరో సెంటర్ సెన్సేషన్ *



## స్వేచ్ఛ?

మొగుడు పోయి అపనిందల పాలయినా రేఖ కుమిలి కృశించిన ఛాయాలేవీ కన్పించవు. అందుకు ఆమె చెక్కుచెదరని అందమే సాక్ష్యం! ‘ఫూల్ బనే అంగారే’ సినిమాలో చూపుల్ని చెదరగొట్టే అందంగా కన్పిస్తుంది రేఖ.

“అంత ఘోరం జరిగిపోయినా మీరింత అందంగా, హాయిగా ఎలా వుంటున్నారు?” అని అడిగితే...

“గాలి కబుర్లు చెప్పి పబ్బం గడుపుకుపోయే సోకాల్డ్ ఫ్రెండ్స్ నాకెవరూ లేరు కాబట్టే హాయిగా వుంటున్నా” అంటూ గర్వంగా చెప్తుంది.

— శ్రీబా.

